TIMES OF VARTHA (19-09-2025)_times of varha main (13-2).qxd 9/19/2025 10:20 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 19 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 52 పేజీలు 08 వెల : 6/-


## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం



- పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

నల్లగొండ : తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను న మ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్ర మానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీ య భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు.

## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

- తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురు వారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యా ర్థులకు అందించేందుకు లిండీ కామె రాన్ అంగీకరించారు. ఎడ్యు కేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహ కారం అందించేందుకు సిద్ధంగా ఉ న్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూని వర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలం గాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉ పాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు.

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

- నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్



న్యూఢిల్లీ : నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీ డియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరస నలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉ ంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు .తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్య తలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లా డారు. ఈ సంభాషణకు సంబంధించిన విష యాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సు శీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిం దని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పో యినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలి పారు.

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉ పయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ






న్యూఢిల్లీ కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్‌కి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగిం చారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొల గింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యం గా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధిం చి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామ న్నారు. త్వరలో ఎన్నికల సం ఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీ పై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు.

## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

- మహనీయుల చరిత్రలను తెలియచేయండి
- సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణలో ఈటెల



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : పిల్లలకు వారసత్వంగా ఆస్తులు కాకుండా విలువలు, సంప్రదాయాలు, దేశభక్తిని నేర్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కన్నవారిని, కన్నపిల్లలను, జీవిత భాగస్వామిని చంపుకుంటున్న ఘటనలు కలచివేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన విలువలే మనల్ని ఇలాంటి దురాగతాల నుంచి కాపాడతాయని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవం, దేశభక్తి విలువలు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉ ద్యమ సమయంలో తమ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా వదిలివేశామని ఈటల రాజేందర్ అన్నారు. ఆత్మగౌరవం కోల్పోయి వచ్చే ఏ పదవి అయినా విలువలేనిదని ఆయన స్పష్టం చేశారు.

## యూరియా వైఫల్యం కేంద్రానిది



- ప్రభుత్వంపై బురదజల్లుతున్న బిఆర్ఎస్
- మండిపడ్డట్ట మంత్రి సీతక్క

ఖమ్మం,సెప్టెంబర్18: ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, వైరా మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేసి బదనాం చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరా చేయాల్సిన బా ధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాం గ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిందలు వేస్తోందని ఆమె అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని విమర్శించిన మం త్రి సీతక్క, తాము భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు త్వరలోనే మర మ్మ తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన పేదలం దరికీ ఇందిర మ్మ ఇళ్లను, మహిళలకు వివిధ సంక్షేమ పథకాలను అందిస్తు న్నామని తెలిపారు.స్థానికఎన్నికల్లో42శాతం బీసీ రిజర్వేషన్లు అమ లు చేయ డానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరిన ఆమె, స్థాని క ఎన్ని కల నిర్వహణకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు

- పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే
- కెటిఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి

ఖమ్మం,సెప్టెంబర్18 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉ ప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీ హిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉ ంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు.

## మరోమారు నగరంలో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు
- వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు

హైదరాబాద్,సెప్టెంబర్18: నగరంలో మరోసారి భారీ వర్షం అతలా కుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచి కొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ- కారిడార్‌తో పాటు- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు- వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్ర మ త్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశ ముం డడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జూబ్లీహిల్స్, బంజా రాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీ ర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

- రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి
- అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం
- రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు



న్యూఢిల్లీ: ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారం టూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమ ర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
19-09-2025
2

## బిజెపి ఆధ్వర్యంలో స్వేచ్ఛా భారత్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్షంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు కట్టపై బతుకమ్మ ఘాట్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వేచ్ఛా భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ నాయకులు పాల్గొని స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి, ఘాట్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు దేశ వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నేడు మంచిర్యాల రాముని చెరువు కట్ట బతుకమ్మ ఘాట్ పరిసరాల ప్రాంతాల్లో రానున్న బతుకమ్మ పండుగ నేపథ్యంలో స్వేచ్ఛా భారత్ నిర్వహించి, చెత్త, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు తొలగించి, శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు అందరూ సైతం తమ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు.ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, పట్టి వెంకట కృష్ణ, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, వైద్య శ్రీధర్, బొద్దున మల్లేష్, వేలుముల దుర్గా ప్రసాద్, తోట మల్లికార్జున, మట్టుపల్లి జయరామ రావు, పచ్చ వెంకటేశ్వర్లు, మోతె సుజాత, కర్ర లచ్చన్న, బెల్లంకొండ మురళి, గాజుల ప్రభాకర్, బోయిని దేవేందర్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, అర్నకొండ శ్రీనివాస్, తరుణ్ సింగ్, పచ్చ స్వప్న రాణి లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మండల తహశీల్దార్ సతీష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

డబుల్ బెడ్ రూమ్ ఇంటి కొరకు దరఖాస్తు చేసు కోవడానికి మండల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగు రాలి వద్దకి మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, గిర్ధవార్ గణపతి రాథోడ్ లు స్వయంగా వచ్చి, ఆమె నుండి దరఖాస్తు తీసు కొని, మానవత్వం చాటారు.ఈ సందర్భంగా దివ్యాంగు రాలైన మహిళకు ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని, వికలాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఆమెకు భరోసా కల్పించారు. వికలాంగురాలు ఆవేదనను అర్థం చేసుకొని, స్పందించిన తహశీల్దార్ పి.సతీష్ కుమార్, ఆర్ఐ గణపతి రాథోడ్ లను పలువురు అభినందించారు.

## జిల్లాలోని సాగునీటి వనరుల వివరాలు యాప్ లో నిక్షిప్తం చేయాలి

### జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి పూర్ణచంద్ర రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని అన్ని సాగునీటి వనరుల వివరాలు యాప్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి పూర్ణచంద్ర రావు గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని 7వ చిన్న తరహా నీటి వనరుల గణనలో భాగంగా మంచిర్యాలలోని 3 చెరువులకు సంబంధించి క్షేత్రస్థాయిలో వివరాలు, ఫోటోలను యాప్ లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని సాగునీటి వనరుల వివరాలను యాప్ లో నమోదు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు గురువయ్య, సురేష్ కుమార్, మండల సహాయ గణాంక అధికారులు హన్మోహన్, సురేందర్ లు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో మూగ, చెవిటి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు మంగారపు యశ్వంత్ కు గురువారం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ 20 సంవత్సరాల కారాగార జైలు శిక్ష, 12,500 జరిమానా విధించారు. ఏప్రిల్ 26,2023న బాలిక తల్లి తన భర్త పై పెట్టిన కేసు గురించి చెన్నూరు కోర్టుకు వెళుతూ, తన దివ్యాంగురాలైనా బాధితురాలిని తన తల్లి ఇంటి వద్ద ఉంచగా, కోర్టు అనంతరం ఆమె ఇంటికి ఇంటికి వచ్చి, బాధితురాలిని కూల్ డ్రింక్ కొరకు సమీప దుకాణంకు పంపగా, బాధితురాలు ఎంత సమయానికి రాకపోవడంతో ఆమెను వెతుక్కుంటూ వెళ్లగా, అదే ప్రాంతానికి చెందిన మంగారపు రాజయ్య ఇంటి వద్ద బాధితురాలి చెప్పులు కనపడగా లోపలి వెళ్లి, చూసేసరికి మంగారపు రాజయ్య కొడుకు మంగారపు యశ్వంత్ అలియాస్ బన్నీ బాధితురాలుపై అఘాయిత్యానికి పాల్పడుతూ కనిపించాడు, బాధితురాలు సైగలతో విషయాన్ని తన తల్లికి తెలపడంతో, ముద్దాయి పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు తల్లి అప్పటి భీమారం ఎస్ఐ బి అశోక్ కు ఫిర్యాదు చేసింది. దీనిపై శ్రీరాంపూర్ సీఐ బి రాజు దర్యాప్తు ప్రారంభించి, బాధితురాలి వాంగ్మూలాని ఆమె తల్లి సైగలతో తెలుసుకోగా, బాధితురాలు సైగలతో చెప్పగా వసి 33 డి శకుంతల చే ఆ వాంగ్మూలాన్ని రికార్డ్ చేయించారు. ముద్దాయిని అదే రోజు అదుపులోకి తీసుకొని, రిమాండ్ కు తరలించారు. అనంతరం నేర పరిశోధన పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా, న్యాయమూర్తి లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ ఇరువురు వాదనలు విని, తదనంతరం మంగారపు యశ్వంత్ అలియాస్ బన్నీ నేరం చేసినట్లుగా రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరాల కారాగార జైలు శిక్ష, 12500 రూపాయల జరిమానా విధించారు. అదేవిధంగా బాధితురాలికి 7 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిఎల్ఎస్ఏ కు సిఫార్సు చేశారు. ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడడానికి ముఖ్య పాత్ర వహిస్తూ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ రాంభావో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి, తన వాదులను వినిపించి, నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఈసందర్భంగా డిసిపి ఏ భాస్కర్, జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు ల పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశ పెట్టడానికి సహకరించిన శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్, భీమారం ఎస్ఐ కే శ్వేత, కోర్ట్ కానిస్టేబుల్ ఓ ధర్మయ్య, లైజన్ అధికారి చుంచు వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఎన్ గోవిందరావు, ప్రాసిక్యూషన్ బృందాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# త్వరలో సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు

### ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి, కేటగిరీ-బి పదోన్నతులు

### ఒక్కసారే ఖాళీలతో నిమిత్తం లేకుండా పదోన్నతులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి, ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ పదోన్నతులు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి పదోన్నతి ఇవ్వడానికి అదేవిధంగా ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ పదోన్నతులు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు సింగరేణి సిఎండి



ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఇటీవల జరిగిన 38వ సిఎండి స్థాయి, 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ-డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష, అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ%-%డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి కి ఖాళీల ప్రకారం పదోన్నతులు లను కల్పిస్తుండేవారు. అదేవిధంగా ఎక్స్ కవేషన్ కేటగిరి - సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష, అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించి నట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఈ అంశంపై చర్చించి, నివేదికను సమర్పించారు. ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి పదోన్నతులు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి పదోన్నతి ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ-బి గా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష, అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుంది.వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు లభించనున్నాయి.

# సింగరేణి గ్లోబల్ విస్తరణకు ఎస్బిఐ సహకారం

- ముంబయిలో ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టితో సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ భేటీ
- విస్తరణ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని కోరిన సిఎండి ఎన్ బలరామ్
- అభివృద్ధి ప్రాజెక్టుల్లో పాలుపంచుకుంటామన్న ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి
- దశాబ్దాలుగా సింగరేణికి లీడ్ బ్యాంక్ గా వ్యవహరిస్తున్న ఎస్బీఐ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బిఐ)తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ గురువారం ముంబయి లోని ఎస్బిఐ ప్రధాన కార్యాలయంలో ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండి సత్యేంద్ర కుమార్ సింగ్, సిజిఎం శైలేష్ ఉన్నితన్ లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ఈసందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించబోతోందని, ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించగా, దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేట్ ఏజెన్సీతో అధ్యయనం జరుపుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ, దేశంలో సైతం పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని సింగరేణి నిర్ణయించిందన్నారు. అదేవిధంగా పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, 5 వేల మెగావాట్ల సోలార్, థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను సైతం ఏర్పాటు చేయాలని భావిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అనంతరం ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ, సింగరేణి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ, సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బిఐ సంస్థ సింగరేణితో మంచి అనుబంధం కలిగి ఉందని తెలిపారు.ఎస్బిఐతో దశాబ్దాల బంధం సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75 శాతం కార్మికులకు ఎస్బిఐ లోనే ఖాతాలు ఉన్నాయి. అదేవిధంగా సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బిఐ కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం సైతం జరిగింది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్ బలరామ్ ఎస్బిఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

## 19న ఏఐటియుసి ఆధ్వర్యంలో చలో జిఎం కార్యాలయం

### జిఎం కార్యాలయం ఎదుట ధర్నాను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణికి 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో నిర్వహించు చలో జిఎం కార్యాలయం కార్యక్రమంలో భాగంగా ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం ఏరియాలోని కాసీపేట 2 గనిపై యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో జిఎం కార్యాలయం కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని, కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశాలలో ప్రధాన డిమాండ్లైన సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి యాజమాన్య తిరిగి చెల్లించడం తదితర డిమాండ్లపై ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి చెల్లించాల్సిన సుమారు 43 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు నూతన బొగ్గు గనులను తెప్పించి, సింగరేణి ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం దృష్టి పెట్టాలన్నారు. స్ట్రక్చరల్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న సమస్యలన్నింటిపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో అందరిని కలుపుకొని, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, పిట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండపల్లి నరసయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బొద్దుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కృష్ణ చారి, కమిటీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, రాజ కొమురయ్య, నీలయ్య, అంజద్ ఖాన్, అరుణ్, నర్సిరెడ్డి, రత్నం నవీన్, లింగమూర్తి, వేణుగోపాల్, సాగర్ లు పాల్గొన్నారు.

## నలమాద పురుషోత్తం రెడ్డికి బొరంచు శ్రీకాంత్ రెడ్డి ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి వర్ధంతి సందర్బంగా గురు వారం తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హజారై పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించరు.ఆయన వెంట ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## సంచార కులాల డిమాండ్లను పరిష్కరించాలి

### కండ్లకు గంతలతో వినూత్న నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచార కులాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సంఘం నాయకులు అనేక సంవత్సరాలుగా సంచార జాతుల డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ, పాలక ప్రభుత్వాలు ఏ ఒక్క డిమాండ్ ను పరిష్కరించిన పాపాన పోలేదని ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సంచార కులాల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో కనీసం స్థానం లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంచార కులాల డిమాండ్ లను పరిష్కరించి, న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని మూడవ షెడ్యూల్లో సంచార కులాలను చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ కమిషన్ చేత సంచార కులాలపై అధ్యయనం చేయించి, అందుకు వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ ఎంబిసి, డిఎన్టి లకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల వారిని ఎంబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు ఏబిసిడిల గ్రూపులుగా వర్గీకరిస్తే, ఎంబిసి డిఎన్టి కులాలకు స్థానిక సంస్థల్లో అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన వర్గీకరణను అమలు చేయాలన్నారు. డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన చొరవ చూపాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న, నాయకులు చెలిమెల అంజన్న, శాఖపూరి భీంసేన్, అశోక్ వేముల, కీర్తి బిక్షపతి, నెన్నెల నరసయ్య, అంకం సతీష్, చంద్రగిరి చంద్రమౌళి, సురేంద్ర చారి లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం సాయి భోజన్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం అతని కూతురు అల్లుడు జీగురు మాలతి, నాగయ్య ఆర్థిక సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది,సాయి భోజన్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్‌లు సూచించారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532,ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతు రాజుల తిరుపతి, జి లావణ్య, జి రమాదేవి, ఎం కవిత, ఎన్ స్వరూప, పి ప్రశాంత్, ఎం రాఘవ, భీమన్న, దాతలు మాలతి, నాగయ్య లు పాల్గొన్నారు.

## జిల్లా సహకార అధికారితో సమావేశమైన టీఎన్జీవో నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా నూతన జిల్లా సహకార అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ బిక్కుని జిల్లా సహకార శాఖ కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, మొక్కలు బహుకరించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు మాట్లాడుతూ, టీఎన్జీవో యూనియన్ కు సహకార శాఖ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. టీఎన్జీవో సభ్యులు అందరూ సమిష్టిగా కృషిచేసి, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సహకార శాఖ ఉద్యోగులు టీఎన్జీవో యూనియన్ కు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, సురేందర్, హౌసింగ్ సొసైటీ సభ్యులు ప్రసాద్, రాజేందర్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ లు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అంబేద్కర్ రడగంబల బస్తికి కుజ్జూర్ పృథ్వీరాజ్(37) మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, పృథ్వీరాజ్ కు 2018లో తాళ్లపల్లి సుప్రియ తో వివాహం జరగగా, పృథ్వీరాజ్ ఎప్పుడు మద్యం తాగి వచ్చి, తన భార్యతో గొడవ పడగా, ఆమె వాళ్ళ పుట్టింటికి వెళ్తుండేది. జూన్ 25,2025న పృథ్వీరాజ్ తన భార్యతో గొడవ పడగా, ఆమె మరలా పుట్టింటికి వెళ్ళింది.తన భార్య తిరిగి రాకపోయే సరికి పృథ్వీరాజ్ మద్యానికి బానిసై, సెప్టెంబర్ 17న రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు రాడుకు చీరతో ఉరివేసుకొని,ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు మృతిని తల్లి కుజ్జూర్ కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## కామారెడ్డి టౌన్3 విద్యుత్ శాఖ సిబ్బందికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి: వరద పరిస్థితులు మరియు గణేశ్ విసర్జన విధుల్లో తమ అంకితభావం, ధైర్యం మరియు నిస్వార్థ సేవను అందించిన కామారెడ్డి టౌన్%-%3 విద్యుత్ శాఖ సిబ్బందిని అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిబ్బందికి అభినందనలతో పాటు గుర్తుగా సన్మాన చిహ్నాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామలక్ష్మి %-ాజు%, కిరణ్ చైతన్య %-ాణజు% పాల్గొని సిబ్బందిని అభినందించారు. వారు మాట్లాడుతూ, “సంక్షోభ సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో చూపిన కృషి అమూల్యం. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఈ సిబ్బందిని అభినందించడం మా గర్వకారణం” అని తెలిపారు.

## ప్రభుత్వ భూములు కబ్జాకు పాల్పడుతున్న ఆ నలుగురిపై చర్య తీసుకోవాలి

పోతంగల్లో గ్రామస్తుల రాస్తారోకో....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బాధితులు రాస్తారోకో చేశారు . ఎమ్మార్వో గంగాధర్ వచ్చేంతవరకు తాము తమ రాస్తారోకో కార్యక్రమం విరమింప జేయబోమని రాస్తారోకోహాభీష్మించుకొని కూర్చున్నారు.171 సర్వే నంబర్లు ఉన్న ప్రభుత్వ భూములను ఆ నలుగురు కబ్జా చేస్తున్నారని వాటిని పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోళన దిగారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు తాసిల్దార్ వచ్చి తన కార్యాలయంకి తీసుకువెళ్లి బాధితుల ఇబ్బందులను, వారి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ విషయంపై సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని తాసిల్దార్ గంగాధర్ హామీ ఇచ్చారు.

## నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్-2025లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్న షాయిస్తా తహరిమ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం బోర్లం గ్రామానికి చెందిన సయ్యద్ అమీన్ హుస్సేన్‌లి కుమార్తె షాయిస్తా తహరిమ్ నేషనల్ లెవెల్ టాలెంట్ -2025 లో జోనల్ స్థాయిలో 4వ ర్యాంకు సాధించి సీన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారిచే మెడల్, అవార్డు, సర్టిఫికెట్, క్యాష్ చెక్ స్వీకరించారు. షాయిస్తా బాన్సువాడ పట్టణంలోనిన్యూటన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువు తున్నారు. అవార్డు రావడంతో న్యూటన్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం







ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ అవార్డులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) ఏ భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, గౌరవాధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కోట ఇన్స్టిట్యూట్ ప్రతినిధి టి అంజిరెడ్డి లు తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులకు గురు బ్రహ్మ అవార్డులతోఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ, ట్రస్మా సంఘంలో సుమారు 150 పాఠశాలలు సభ్యత్వం ఉండగా, 120 పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గురుబ్రహ్మ అవార్డులతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులను సైతం సన్మానించామని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ట్రస్మా ప్రైవేట్ ఉపాధ్యాయులకు విద్యా పురోగతి కోసం శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని, ప్రతి సంవత్సరం తమ ఉపాధ్యాయులను సన్మానించుకుంటున్నామని వివరించారు. డిసిపి ఏ భాస్కర్ మాట్లాడుతూ, నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రజలను విద్యావంతులుగా తయారు చేసే గొప్ప పాత్ర ఉపాధ్యాయులదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షలాదిమంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఇలాంటి గొప్ప వృత్తిలో ఉన్న ఉపాధ్యాయ లోకానికి తనవంతుగా సహాయక సహకారాలు అందించేందుకు సిద్ధంగాట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ, ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ట్రస్మా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు, సురభి శరత్ కుమార్, యార్లగడ్డ బాలాజీ, రామ్ వేణు, అఖిలేందర్ సింగ్, బద్దం పురుషోత్తం రెడ్డి, డేనియల్ రాజ్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు గోనె భాగ్యలక్ష్మి, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు కొమ్ము దుర్గాప్రసాద్, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పరిపాలనలో సుఖసంతోషాలతో ప్రజలు


- అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమంలో 40 వేల ఫిర్యాదులు
- మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్
- కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రాలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

గత బిఆర్ఎస్ పరిపాలనలో ముఖ్య కెసిఆర్ పరిపాలనలో ప్రజలందరూ అన్ని విధాలుగా సుఖసంతోషాలతో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తెలిపారు. అప్పుడే మంచిగా ఉండే తెలంగాణ మా గ్రామం నుంచే కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన 40000 ఫిర్యాదులను గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యాలయ అధికారులకు అందజేశారు. ముందుగా జిల్లాలోని క్యాతనపల్లి లో గల సుమన్ నివాసంలో సమావేశం నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అప్పుడే మంచిగా ఉండే తెలంగాణ మా గ్రామం నుంచే కార్యక్రమంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా చెన్నూరు నియోజకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు తిరిగి, కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు ప్రజలకు వచ్చాయా లేదా అని, ఎవరి పరిపాలన బాగుందని, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల పరిపాలన బాగున్నదా, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన బాగుందా అని ప్రజల నుండి ఫిర్యాదుల రూపంలో స్వీకరించడం జరిగిందని వివరించారు. ఈ కాంగ్రెస్ పరిపాలనలో రైతులు, విద్యార్థులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు అనేక రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో 15 రోజులలో ఫిర్యాదుల రూపంలో సుమారు 40 వేల ఫిర్యాదులను ఈ కార్యక్రమంలో స్వీకరించడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు మదన్ లాల్ ధింగ్రా



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహానుభావులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్వాతంత్రం సిద్ధించడానికి ముఖ్య కారకులు అయ్యారని వారిలో దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు మదన్ లాల్ ధింగ్రా అని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జై పురుషోత్తం మాజీ ఆర్మీ జవాన్ సింగరేణి సెక్యూరిటీ గార్డ్ రాజేష్ పివ్హాల్ లు తెలిపారు. గురువారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మదన్ లాల్ ధింగ్రా జయంతి వేడుకలు మాజీ ఆర్మీ జవాన్, కార్మి యుద్ధ వీరుడు రాజేష్ పివ్హాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మదన్ లాల్ ధింగ్రా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పివ్హాల్ లు మాట్లాడుతూ, మదన్ లాల్ ధింగ్రా పంజాబీ రాష్ట్రానికి చెందిన సంపన్నమైన కుటుంబానికి చెందిన వాడని, వారి కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములు ఉండగా ఆ కాలంలోనే వారు దేశ విదేశాలలో ఉన్నత విద్యలు అభ్యసించారని తెలిపారు.మదన్ లాల్ ధింగ్రా ఇంగ్లాండ్‌లో చదువుతున్నప్పుడు బ్రిటిష్ సీక్రెట్ పోలీస్ అధికారి విలియం హట్ కర్జన్ వైల్లీని హత్య చేయగా,మదన్ లాల్ కు అతి చిన్న వయస్సు లోనే మరణశిక్ష విధించారని, మదన్ లాల్ ధింగ్రా తనకు మరణశిక్ష విధించిన కోర్టును కోర్టుగా భావించడంలేదని, తనకు శిక్షవేసే అధికారం కోర్టుకులేదని దేశం కోసం ప్రాణాలర్పించడానికి గర్వపడుతున్నానని ప్రకటించి తన దేశభక్తిని చాటి చెప్పాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ శ్రీనివాస్, పి తిరుపతి రెడ్డి, వై సుధాకర్, వెంకటేష్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు18 నిర్మల్ జిల్లాలో



పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ అధికారులను ఆదే శించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధి కారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పార దర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర (కింద తగిన ధర లభించేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. కొను గోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఎడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
19-09-2025


# 'చలో ఎస్పీడీ ఆఫీస్' పిలుపును జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి జిల్లాలోని కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో జరిగే "ఛలో ఎస్పీడీ ఆఫీస్ " కార్యక్రమం పోస్టర్లను కామారెడ్డి జిల్లా రాజంపేట, జంగంపల్లి, మాచారెడ్డి, టేక్రియాల్ కేజీబీవీల వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు 26వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్పీడీ) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణలో PDSU జిల్లా అధ్యక్షుడు సురేష్, కేజీబీవీ సిబ్బంది శశికళ, మమత, స్వరూప, సబిత, విజయలత, శిరీష, మాధవి, గంగామణి, గంగాలక్ష్మి, లలిత, యాదమ్మ, వాణి, లక్ష్మీ, యమున తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గంలో రాజకీయ సంక్షోభం

### కాంగ్రెస్ లో గ్రూప్ కలహాలు.. బిఆర్ఎస్‌లో చేరికలు..

### తారస్థాయికి చేరుతున్న విమర్శ ప్రతి విమర్శల...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పేరు చెప్పగానే స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేరు గుర్తుకు వస్తుంది, నియోజకవర్గంలో ఏక చత్రాదిపత్యం వహించిన పోచారంకు ,ఏనుగు రవీందర్ రెడ్డి రూపంలో గడ్డుకాలం ప్రారంభం అయిందని చెప్పుకోవచ్చు....తిరుగులేని నాయకుడిగా పేరు పొందిన పోచారంకు గతంలో ఆయన తీరు అహంకారం నచ్చక ప్రజలు బాజిరెడ్డి గోవర్ధన్ కు అవకాశం ఇచ్చారూ..దీంతో పోచారం 5ఏళ్లు ప్రతిపక్షం లో ఉండి తన తప్పు తను తెలుసుకొని మళ్ళీ తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొంది. తెరాస పార్టీలో ప్రత్యేక రాష్ట్రం వచ్చాక మంత్రి,స్పీకర్ పదవులు అనుభవించి.... ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ లోకి ఆయన పార్టీ పిరాయించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు....ఇదిలా ఉండగా బాన్సువాడ లో అప్పటి వరకు పార్టీ నీ నమ్ముకున్న కాసుల బాలరాజుకు సార్వత్రిక ఎన్నికల్లో టికెట్ లభించక పోవడం తో అసంతృప్తి చెందారు. అంతేకాదు ఒకింత ఆత్మహత్యే శరణ్య మనీ పురుగుల మందు కూడా సేవించారు... కాంగ్రెస్ పార్టీ పక్క నియోజకవర్గ మైన ఏనుగు రవీందర్ రెడ్డి కి టికెట్ కేటాయించారు....దీంతో కాసుల బాలరాజు చేసేదిమీ లేక.... రాజకీయంలో శాశ్వత మిత్రులు ఉండరు.హొశాశ్వత శత్రువులు ఉండరని నానుడికి, నిదర్శనంగా గత 30 ఏళ్లుగా పోచారంకు వ్యతిరేకంగా ఉన్న ఆయన చివరికి గత్యంతరం లేక పోచారం శ్రీనివాస్ రెడ్డి పంచకే చేరాల్సి వచ్చింది. దీంతో బాన్స్వాడలో కాంగ్రెస్ పార్టీలోనే రెండు గ్రూపులు ఏర్పడి రాజకీయ సంక్షోభం నెలకొంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాసుల బాలరాజు, పోచారం భాస్కర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మీనా గార్డెన్లో జరిగిన బోర్లం గ్రామవాసి పార్టీ కార్యకర్త సయ్యద్ వహీద్ కూతురు పెళ్లి వేడుకల్లో గురువారం నాడు పాల్గొని వధూవరులకు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఆగ్రో ఇంట్రెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. వీరితో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు నేర్రే నర్సింలు, రాజేశ్వర్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, పెద్దపట్లోళ్ల పర్వారెడ్డి,గోపన్ పల్లి సాయిలు, సతీష్ గౌడ్, సయ్యద్ జలీల్, మంద శ్రీను, గైని రవి, మన్నే చిన్న సాయిలు,సయ్యద్ సులేమాన్, కాపర్తి భరత్, సునుగురు సత్యం, గాండ్ల సాయిలు, మన్నే రమేష్, జోగోళ్ల మోహన్, షేక్కరి సాయిలు, పాల్గొన్నారు.

## పలువురు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్ధాపూర్ గ్రామంలో వర్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.సిద్ధాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్యఅనుచరులు జాకోర సొసైటీ అధ్యక్షులు దశరథ్ ఏనుగు రవీందర్రెడ్డివిధివిధానాలు, వైఖరినచ్చ క గురువారం నిర్వహించినకార్యక్రమంలో భాస్కర్ రెడ్డిని కలిసి దశరథ్ వారి సతీమణి సిద్ధాపూర్ మాజీ సర్పంచ్ కలియా భాయి , చెల్క తండా మాజీ సర్పంచ్ సంతోష్ , జకోరా సొసైటీ ఉపాధ్యక్షులు గఫర్ వారి అనుచరులు సుమారు 500 పైగా వారి పూర్తి మద్దతు పోచారం భాస్కర్ రెడ్డి కి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం జాతీయ నిరుద్యోగ దినం - యూత్ కాంగ్రెస్..




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా జాతీయ నిరుద్యోగ దినం గా పేర్కొంటూ టీ అమ్ముతూ , బైక్ మెకానిక్ షాప్ లో రిపేర్ చేస్తూ వినూత్న కార్యక్రమం నిర్వహించబడింది.బాన్సువాడ పట్టణ కేంద్రంలో కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారుమాట్లాడుతూ మోదీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని దొంగ హామలిచ్చి గద్దనక్కి ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు అనేకం ఉన్నపటికీ నోటిఫికేషన్ వెయ్యకుండా నిరుద్యోగుల పొట్టకొట్టుకుంటు పబ్బం గడుపుతున్నారు. మరోరకంగా ఓటు చోరీ తో గద్దెనికీ ప్రజలను మోసం చేసి గద్దెనేకడం జరిగింది అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు ఆదుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి,

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ ఆయుష్మ, నుఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనీ ఆయుష్మ, ను ఆరోగ్య ఉప కేంద్రం కాచాపూర్, ఈ సన్న పల్లి, రామేశ్వర పల్లి, గ్రామాల్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారి డాక్టర్, చంద్రశేఖర్ ఆదేశాల మేరకు డాక్టర్, హేమిమా ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం మన గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 17.9.2025 ప్రారంభించారు. ఈ కార్యక్రమా న్ని మన బిక్కనూర్ మండలంలో17.9.2025 నుండి 2 అక్టోబర్ 2025 వరకు ఆరోగ్య ఉప కేంద్రాలలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈరోజు కాచాపూర్ లో ఎంఎల్ హెచ్ పి, పూజ, శ్యామల, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు ఈసన్నపల్లిలో, ఎం ఎల్ హెచ్ పి, ప్రశాంత్, ఏఎన్ఎం, యశోద, రామేశ్వర్ పల్లి లో ఎం ఎల్ హెచ్ పి, డాక్టర్, అమిత, మాధవి, ఏఎన్ఎం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు సూపర్వైజర్ రాజమణి, సువర్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట్ రమణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాన్సువాడ కల్కి చెరువులో గుర్తు తెలియని మహిళ శవం లభ్యం...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకుతెలియజేయునది ఏమనగాగురువారంతేదీ18-09-2025 ఉదయం అందాజ ఏడు గంటల సమయంలో బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువులో గుర్తుతెలియని మహిళా శవం వయస్సు అందాజా 45-50 సంవత్సరాలు లభ్యమైనది. ఈ మహిళ శరీరంపై మెరూన్ కలర్ డిజైన్ సారీ, ఆకుపచ్చ రంగు జాకెట్, గులాబీ రంగు స్వెటర్ ధరించి కలదు. ఈ మహిళను ఎవరైనా గుర్తించినట్లయితే బాన్సువాడ పిఎస్లో తెలియ పరచగలరు అని స్టేషన్ హౌస్ ఆఫీసర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని సమాచారం కొరకు 87126 86 167 నంబర్ను సంప్రదించాలని సూచించారు.

## జల్లపల్లి గ్రామంలో బారాస జెండాను ఆవిష్కరించిన నియోజకవర్గ నాయకుడు షేక్ జుబేర్



టైమ్స్ ఆఫ్ వార్త ు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల మండలం జల్లా పల్లి విలేజ్ లో గురువారం నాడు టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొతంగల్ మండల అధ్యక్షుడు నవీన్, జల్లాపల్లి పార్టీ అధ్యక్షుడు ఆరిఫ్, మోరే కిషన్, సమీర్, మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, తెల్ల రవికుమార్, మాజీ జెడ్పిటిసి సయ్యద్ ఫారుక్ హైమత్, యూసుఫ్,ఇబ్రహీం, పెరోస్, జునేత్, పార్టీ కార్యకర్తలు, పాల్గొనడం, జరిగింది.

## గంధం రాజు పుట్టినరోజు వేడుకల లో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కేపీహెచ్ బి కాలనీ 4వ ఫేస్ పెద్దమ్మ గుడిలో జరిగిన 114 డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ గంధం రాజు పుట్టినరోజు వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మండలి దయాకర్ , కొల్లా శంకర్ , పోలే బోయిన శ్రీనివాస్ , సాలాది శంకర్ , ఆత్మూరి మోహన్, పులగం సుబ్బు, మోటే పల్లి శివ తదితరులు పాల్గొని గంధం రాజు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..

## చింతకాని ఎస్ఐగా వీరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




చింతకాని ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై వీరేందర్.చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా ఖమ్మం హెడ్ క్వార్టర్స్ కు బదిలీ.

## బిజెపి కాంగ్రెస్ లకు అధికారంలో ఉండే నైతిక హక్కు లేదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




సకాలంలో రైతులకు యూరియా ఇవ్వలేని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు అధికారంలో ఉండే నైతిక హక్కు లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. జిల్లాలోని చెన్నూరు పట్టణంలో సిపిఎం చెన్నూరు మండల శాఖ ప్రధమ మహాసభ సిపిఎం నాయకురాలు కరిమ నాగజ్యోతి అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోకి అమెరికా నుండి ఎలాంటి సుంకాలు లేకుండా పత్తి, పాలు, చికెన్, సోయాబీన్ లను దిగుమతి చేసుకోవడానికి అంగీకరించిందని, దీంతో రాబోయే కాలంలో రైతులు తమ పంటను అమ్ముకోలేక, అప్పుల పాలై, వ్యవసాయాన్ని వదులుకొని, కూలీలుగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. స్వదేశీ జపం చేస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి లు ఆచరణలో మాత్రం విదేశాలకు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుమని చెప్పుకుంటున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు 100 కోట్ల జనాభా పేదరికంలో మగ్గడానికి కారకులెవరో చెప్పాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో వరదల మూలంగా పంట చేన్లు మునిగిపోయి, రోడ్లు తెగిపోయి, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే తెగిపోయిన రోడ్లను మరమ్మతులు చేయలేని దుర్భర స్థితిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయని, పంట నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి సైతం నష్టపరిహారం ఇవ్వలేకపోయారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదరికాన్ని పెంచుతున్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల విధానాలపై పోరాడుతున్న వారిని నిర్బంధాలతో అణిచివేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోకుంటే, రాబోయే కాలంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ చెన్నూరు మండల కమిటీని ఎన్నుకున్నారు. సిపిఎం చెన్నూరు మండల నూతన కార్యదర్శిగా బొడెంకి చందు ను ఎన్నుకోగా, 20 మంది శాఖ కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొడెంకి చందు, పాయిరాల రాములు, కరిమ నాగజ్యోతి, సరిత, నగేష్, బొందయ్య, రమాదేవి, కృష్ణమాచారి, అనిల్, కమల, దుర్గమ్మ, మధు లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
19-09-2025


## వెంకమ్మ చిత్రపటానికి పలువురు నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాసాని వెంకమ్మ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, చింతకాని మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటి, బిజెపి మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు,సిపిఎం నాయకులు రౌతు అప్పారావు, గౌడ సంఘం జిల్లా నాయకులు అమర్ గాని వెంకటేశ్వర్లు, తోడేటి దుర్గాప్రసాద్,నాగులవంచ గ్రామ పెద్దలు బైరు శ్రీరాములు , కాసాని బాల కుమార్ గౌడ్, కాసాని బుచ్చిబాబు,బైరు వెంకటేశ్వర్లు, కాసాని రాములు, కందిమల్ల రవి , అనగాని శ్రీను, కాసాని మహేష్,మంద భాస్కర్,కందిమల్ల కాసియ, కందిమల్ల బుల్లయ్య, అనగానే కళ్యాణ్ కుమార్, బైర గోపి, అనగానే చిన్న వీరబాబు , గంగరాజుల కృష్ణ, కందిమల్ల వీరబాబు, బైరు అప్పారావు పోలీస్,బైరు పెద్ద అప్పారావు, కందిమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలో రాష్ట్ర అధ్యక్షులు మదన మోహన చారి. జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు ఆదేశాల అనుసారం మండల అధ్యక్షుడు పిన్నం బ్రహ్మం. ప్రధాన కార్యదర్శి బ్రహ్మం. కోశాధికారి వెంకటాచారి. రవీంద్ర చారి. మండల గౌరవ అధ్యక్షులు. గంటల సుబ్బాచారి. గంటల తిరుపత చారి.మండల సంఘం ఆధ్వర్యంలోవిశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయము కొదుమూరు గ్రామం నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో నారోజు భద్రయ్య చారి ,రామడుగు వెంకటాచారి ,రామడుగు రామాచారి ,తోడోజు వేణు గోపాల చారి ,తోడోజు వెంకటాచారి ,తోడోజు పిచ్చయ్య చారి ,తోడోజు భార్గవ్ చారి ,తోడోజు పవన్ చారి ,సలోజు రవీంద్ర చారి, సలోజు వెంకటాచారి ,కోట గిరి పరభూషణాచారి, మామిళ్ళపల్లి సత్య నారా యణ చారి ,గంటల సుబ్బాచారి ,సూర్యదేవర పార్వ తాచారి ,కపర్తి బ్రహ్మం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బోర్లాం మాజీ ఎంపీటీసీ పెద్దపట్లల శ్రావణి దేవేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మీనాగార్డెన్ సయ్యద్ వహీద్ గారిప్రథమ పుత్రిక నస్రిన్ గారి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది.హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సయ్యద్ వహీద్ సయ్యద్ మాజీద్, ముదిరాజ్ సంఘంఅధ్యక్షుడు కాదిరెడ్డిరమేష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, మాజీఎంపిటిసి మన్నె విట్టల్, కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ జోన్ అధ్యక్షులు గుజ్జారి రంజిత్, వెస్ట్ జోన్అధ్యక్షులు కాదిరెడ్డి సాయికిరణ్, మాజీ మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూరు, షేక్ ఇమ్రాన్, సయ్యద్ అన్సార్, అఫ్రోజ్,తదితరులు, పాల్గొనడం జరిగింది.

## ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగలపంచ లో ఎన్ఎస్ఎస్ మరియు చింతకాని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఐ సువర్ణ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు డ్రగ్స్కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు నిర్మించాలని సూచించారు. అదేవిధంగా మరొక అతిథి చింతకాని పిహెచ్సి డాక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు తల్లిదండ్రులు మరియు గురువులు మాటలు పాటిస్తూ ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ జి మల్లయ్య,కళాశాల అధ్యాపకులు వరప్రసాద్ ,అయుబు, కృష్ణార్జున ,వెంకట రెడ్డి ,విజయ్, రాంబాబు ,నాగేశ్వరరావు, ఐలేశ్వర్ ,శ్రీనివాసరావు, వీరాంజ నేయులు ,ఉష, వేణుగోపాల్ పాల్గొన్నారు

## పోషణ్ భి పాడాయ్ భి ట్రైనింగ్‌ను వివరిస్తున్న ట్రైనింగ్ సూపర్వైజర్స్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గత మూడు రోజుల నుంచి చింతకాని మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ కు తనికెళ్ల రైతు వేదిక నందు పోషణ్ భి పాడాయ్ భి ట్రైనింగ్ యాప్ ను పిల్లల ఎత్తు, బరువును, గర్భిణి స్త్రీల గురించి ఇతర సమాచారాన్ని ఎలా ఎంటర్ చెయ్యాలని, ట్రైనింగ్ క్లాసులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలోట్రైనింగ్ సూపర్వైజర్స్ జ్యోతి, రాజ్యలక్ష్మి ,కమల ప్రియ , చింతకాని మండలాల్లోని అన్ని గ్రామ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## సుధాకర్ రావుదశదిన కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పాతర్ల పాడు గ్రామంలో కరణం సుధాకర్ రావు దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ మాజీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం ,జిల్లా నాయకులు కేతినేని హరీష్, టిడిపి మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, కోశాధికారి మల్లెల సత్యనారాయణ ,బోనకల్ మండల నాయకులు మైనేని రవి ,గ్రామ అధ్యక్షులు తాళ్లూరు శేషయ్య ,మాజీ వార్డు మెంబర్ వడ్డే పోయిన మంగయ్య, గ్రామ నాయకులు మండేపూడి రామకృష్ణ, మల్లాది సుధాకర్ ,వల్లం కొండ ముత్తయ్య ,తాళ్లూరి రాము, తాళ్లూరి శేఖర్ రావు, ముప్పాళ్ళ కోటయ్య, దాసరి లక్ష్మీనరసయ్య తదితరులు నివాళులర్పించినారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి..

### -జిల్లా వ్యవసాయ శాఖ ఏడీఏ, అపర్ణ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలని జిల్లావ్యవసాయ శాఖ ఏడీఏ, అపర్ణ సూచించారు. గురువారం బిక్కునూర్ మండలం బస్వాపూనూర్ లోని సొసైటీని ఆమె సందర్శించారు. అక్కడ రైతులకు పంపిణీ చేస్తున్న యూరియాను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు యూరియా సరఫరా లో కొన్ని ఇబ్బందులు ఏర్పడినట్టు తెలిపారు. ఇకనుంచి అలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు .

### కళాశాల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్...

బిచ్కుంద పురపాలక కార్యాలయ కమిషనర్ ఖయ్యూం గురువారం మైనారిటీ పాఠశాల కళాశాలను సందర్శించారు. మైనార్టీ కళాశాల పాఠశాలలో ఏం జరుగుతుందో పూర్తి నివేదికను తయారుచేసుకొని ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని ఆయన వివరించారు. దీంతో అధ్యాపకులు విద్యార్థులకు కమిషనర్ కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వ్యవహరించాలని సూచించారు.

## ప్రిన్సిపాల్‌ను టార్గెట్ చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు, సిబ్బంది..

### మైనార్టీ పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద తెలంగాణ మైనార్టీ కళాశాల పాఠశాల లో సమన్వయ లోపంతో విద్యార్థులకు శాపంగా మారుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించేవారు పలువురు కాంట్రాక్ట్ అధ్యాపకుల సిబ్బంది ఏళ్లుగా పాతుకపోవడంతో స్థానిక నాయకులను మస్క చేసుకుని ఇక్కడి ప్రిన్సిపాల్ ను టార్గెట్ చేస్తూ కళాశాల పాఠశాలలో విద్యార్థులకు సరైన విద్యా బోధన అందకుండా చేస్తున్నారని దీనిపై పూర్తిస్థాయిలో ఉన్నత అధికారులు విచారణ చేస్తే అసలు వాస్తవాలు పూర్తిగా బహిర్గతం అవుతాయని పలువురు పేర్కొంటున్నారు.ప్రిన్సిపల్ విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని కాగా అధ్యాపకులు సిబ్బంది గత ఎన్నో ఏళ్లుగా పాతుకపోవడంతో ఇక్కడ విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా అందకుండా వారి మధ్య సమన్వయం లోపించి పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ ను టార్గెట్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థులను తీర్చి దిద్దాలనే ఎంతో మంచి ఉద్దేశంతో ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయగా ఆశించిన స్థాయిలో ఇక్కడ విధులు నిర్వహించే అధ్యాపకులు సిబ్బందికి సమన్వయ లోపంతో పూర్తిగా నీరు గారి పోతుందని బూడిదలో వేసిన పన్నీరుల మారుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న బండారీ సునీత క్రమశిక్షణకు మారు పేరుగా నిలవడంతో కిందిస్థాయి కాంట్రాక్టు అధ్యాపకులు సిబ్బందికి ఏమి పాలు పోవడం లేదని దీంతో ప్రిన్సిపల్ ఇబ్బందుల గురి చేయాలని చూస్తున్నారని తెలుస్తుంది.ప్రతి విషయంపై నిఘా పెట్టడంతో మైనార్టీ పాఠశాల కళాశాలలో జరిగే ప్రతి విషయంపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు విద్యతో పాటు మంచి ఆహారం అందించేందుకు ప్రిన్సిపల్ ప్రయత్నిస్తుడటంతో పలువురికి ఏం పాలు పోగా ఇబ్బందుల గురి చేస్తున్నారని తెలుస్తుంది గతంలో పనిచేసిన వారు మొక్కుబడిగా చేయడంతో ప్రస్తుతం ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న సునీత సరైన రీతిలో విధులు నిర్వహించాలని సూచించడంతో ఇటీవల వచ్చిన ప్రిన్సిపల్ మాకే దబాయిస్తారా అని స్థానిక నాయకులను మచ్చిక చేసుకుని ఒత్తిడి తెచ్చేందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలుస్తుంది. అంతా కాంట్రాక్టు ఉద్యోగులు కావాలనే కలిసి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



## శాంతి మార్గంలో దుర్గా నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు

### నవరాత్రి ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



టైమ్స్ ఆఫ్ వార్త -ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 22 నుండి దుర్గాదేవి , శారదా దేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా, శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా శాంతి మార్గంలో ఉత్సవాల నిర్వహణకు ఏర్పట్లు చేయడం జరుగుతుందని, నవరాత్రి ఉత్సవాలలో డీజె లకు అనుమతులు ఉండవాని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.గురు వారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన సమన్వయ కామిటీ సమావేశ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని జైనథ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వాహించిన సమన్వయ కామిటీ సమావేశం లో పాల్గొన్నారు. ముఖ్యంగా శారదా దేవిలు ప్రతిష్టించనున్న మహిళ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ శరన్నవరాత్రులు గతంలో మాదిరిగానే భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఎస్పి తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో డీజే లకు అనుమతులు ఉండవని స్పష్టం చేశారు. మండపాల నిర్వహణ లో నాణ్యమైన వస్తువులను కర్రలను, విద్యుత్ సామాగ్రిని, వినియోగించాలని సూచించారు. వర్షాలు ఉన్న సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు మండపాలలో రాత్రి సమయాలలో వ్యక్తులు నిద్రించేలా చూడాలన్నారు.ఈ నవరాత్రి ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు సెక్టార్లవారిగా, క్లస్టర్ల వారిగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈవ్ టీజింగ్ జరగకుండా పట్టణాల మండపాల వద్ద షీ టీం ద్వారా పర్యవేక్షించడం. మండపాల లోనికి జంతువులు ప్రవేశించకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ముఖ్యంగా ప్రజలు పుకార్లను నమ్మవద్దని సూచించారు. అర్ధరాత్రి వరకు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా సౌండ్ బాక్సుల ఏర్పాటు చేయకుండా ఉండాలన్నారు. మండప కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనలతో ఉత్సవాల నిర్వహణ జరగాలని ,సీసీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, డి సాయినాథ్, ప్రణయ్ కుమార్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
19-09-2025
6

# "ముఖ్యమంత్రి సహాయనిధిని 50 శాతానికి పెంచాలి"



### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్

### లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### 110 మందికి రూ.22,29,500ల విలువ గల చెక్కులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం పరంగా అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధిని 50 శాతానికి పెంచాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అరహారైన లబ్ధిదారులకు ఆయన చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. సుభాష్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 110 మందికి 22,29,500 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు. ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని, లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యావంతమైన మహిళలను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పోషన్ మహా ధ్వరా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక పదార్థాలను కేంద్రం అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన పథకాలకు మంగళం పాడిందని అన్నారు. మహిళకు 2500, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ, పోలీసులపై దాడి కేసు



### ప్రధాన నిందితుడు అల్తాఫ్ అరెస్ట్, రిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త -ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి

ఇచ్చోడా మండలం కేశవపట్నంలో అటవీ అధికారులు, పోలీసులపై దాడి చేసిన ఘటనలో ప్రధాన నిందితుడు షేక్ అల్తాఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఇప్పటికే అతడిపై ఏడుకోట్ల కేసులు నమోదై ఉన్నాయని, వాటిలో ఎక్కువలోనూ ప్రధాన నిందితుడిగా వ్యవహరించాడని ఇచ్చోడా సీఐ బండారి రాజు తెలిపారు. ఇన్ని రోజులు పోలీసులను తప్పించుకుని తిరుగుతున్న అల్తాఫ్‌ను ప్రత్యేక మాహిత్యంతో పట్టుకున్నామని చెప్పారు. గత 16వ తేదీన సిరిచల్మా గ్రామానికి చెందిన నేతుల నారాయణ షట్టర్‌ను దౌర్జన్యంగా తీసివేయడానికి ప్రయత్నించడంతో, బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, అల్తాఫ్‌పై ఆధారాలు లభించాయని తెలిపారు. అతనిపై ఎక్స్టార్షన్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. హైకోర్టు ద్వారా గతంలో కొన్ని కేసుల్లో బెయిల్ పొందినా, మళ్లీ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న అల్తాఫ్‌ను వదిలిపెట్టబోమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు హెచ్చరించారు.

## మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఆలూరు మండల బీజేపీ అధ్యక్షులు సూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణానరాష్ట్ర బీజేపీ సేవపక్షం కార్యక్రమంలో భాగంగా దేగాం గ్రామంలో స్వచభారత్ నిర్వాహంచి పరిషరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ కార్యదర్శి యాదగిరి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాస సురేష్,మండల ప్రధానకార్యదర్శులు లోకారామ్రెడ్డి,హర్ష హరీష్, సీనియర్ నాయకులు మల్లయ్య, రమేష్, ప్రణయ్ తేజ్,అశోక్, శివకేశవులు, దశ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గదేవి మండపం నిర్మాణానికి భూమి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలకేంద్రం గ్రామ నడివీధిలో దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించికొని,యువజన సంఘం వారు ప్రతి సంవత్సరంలాగే, ఈసంవత్సరంకూడ భక్తి శ్రద్ధలతో గురువారం శాస్త్రానుశారంగా పండితులచే దుర్గాదేవి మండప భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు . సభ్యులంత ఏ ఆటంకం కలుగకుండా నవరాత్రులు,నవదుర్గాదేవి ఆశీస్సులతో సజావుగా జరుగాలని కోరుకున్నారు.కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కుడుకల నర్సయ్య,రత్నాకర్ రావు,విష్ణుగౌడ్, సాయిప్రదీప్, నరేష్, ప్రదీప్, మెడిదరాజు, ప్రణయ్ (బబ్లు)శివప్రసాద్ (బన్ని హైటెక్ స్వామి), శ్రావణ్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



గురువారం సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలోని పాతర్ల పాడు గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో పండించే పంటలను పరిశీలించడం జరిగింది .దీనిలో భాగంగా బొర్రా శ్రీనివాసరావువరి పంటను పరిశీలించడం జరిగింది. సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించడం వలన ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి ఎటువంటి హానికారం ఉండదని దీని ద్వారా పంటలను పండించడం వలన తక్కువ ఖర్చు మరియు అధిక దిగివండి పొందవచ్చునని రైతులకు వివరించడం జరిగింది. రైతులందరూ కూడా సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస , మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి తేజ , పాతర్లపాడు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## హాస్టల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం నందు విద్యార్థులకు నాలుగు జతల దుస్తులు ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అన్ని రకాల సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు . గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు వసతి గృహ సంక్షేమ అధికారి వెంకటేశ్వరరావును ఎంపీడీవో అభినందించారు.కార్యక్రమంలోహాస్టల్ వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన పోషణ్ భి పాడాయ్ భి ట్రైనింగ్ క్లాసులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మూడు రోజుల నుంచి చింతకాని మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ కు తనికెళ్ల రైతు వేదిక నందు పోషణ్ భి పాడాయ్ భి ట్రైనింగ్ యాప్ గురించి ట్రైనింగ్ సూపర్వైజర్స్ చింతకాని మండలంలోని అంగన్వాడి టీచర్స్ కు పిల్లల ఎత్తు, బరువును, గర్భిణి స్త్రీల గురించి ఇతర సమాచారాన్ని ఎలా ఎంటర్ చెయ్యాలని, ట్రైనింగ్ క్లాసులను నిర్వహించి, వివరించారు. ఈ కార్యక్రమంలోట్రైనింగ్ సూపర్వైజర్స్ జ్యోతి , రాజ్యలక్ష్మి ,కమల ప్రియ , చింతకాని మండలాల్లోని అన్ని గ్రామ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



## పూర్వ కలెక్టర్‌ను సన్మానించిన బిసిటియు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా పూర్వ కలెక్టర్ చక్రపాణి ( 1992-1995) నిజామాబాద్ వచ్చిన సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ ఆఫీస్ గెస్ట్ హౌస్ లో శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఆయన ఇలా కలెక్టర్ గా పని చేసిన సమయంలో 1992-95 జిల్లాలో విద్యలో న్యాయమైన విద్య కై అనేక సంస్కరణలు అమలు చేశారన్నారు. ముఖ్యంగా పదవ తరగతి పై ప్రత్యేక శ్రద్ధ వహించారని, ఆ సమయం లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఇప్పటికి ఆయనను గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## "త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో సాగుదాం"

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

### విమోచన దినోత్సవం చాయాచిత్ర ప్రదర్శనను వీక్షించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజాం నిరంకుశ పాలనలో తమ మాన, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన బాటలో సాగుదామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. గురువారం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విమోచన దినోత్సవం చివరి రోజు ఛాయాచిత్ర ప్రదర్శనకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం అభినందించ విషయం అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జి గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితరుల ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, లెఫ్టినెంట్ ఎన్ సిసి ఆఫీసర్ డాక్టర్ ఎం. రామస్వామి, సీబీసీ ఏపీఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెలవారీ పింఛను పెంచాలంటూ వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ డిమాండ్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వికలాంగులకు,వృద్ధులకు పింఛను పెంచాలంటూ వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాలు ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి,ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించాయి. వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. ఆ హామీల ప్రకారం పింఛను పెంచకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. 22నెలలుగా పింఛను పెంపు ఊసే లేదని ఆరోపించారు. వికలాంగులకు రూ. 6,000, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ. 4,000 చొప్పున పింఛను పెంచాలని కండరాల క్షీణత ఉన్నవారికి రూ.15,000 పింఛను ఇవ్వాలని అన్నారు. కొత్త పింఛన్లు మంజూరు చేయాలని,ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు పిల్లంగోలి సావిత్రి మాదిగతోపాటు ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కుర్నాపల్లిలో చోరీ.. మూడున్నర తులాల బంగారం,నగదు అపహరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లిలో బుధవారం రాత్రి ఓ చోరీ వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఇంటి తాళాలు పగలగొట్టి సుమారు మూడున్నర తులాల బంగారం, నగదుతో పాటు వెండి వస్తువులను అపహరించారు.కుర్నాపల్లి గ్రామానికి చెందిన తులసిగారి నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఒక ఫంక్షన్‌కు వెళ్ళిన సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది.ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దొంగలు ఇంటి తాళాలను పగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను ధ్వంసం చేశారు. బీరువాలో ఉన్న 3తులాల 8గ్రాముల బంగారం, రూ.30,000 నగదు,10 గ్రాముల వెండిని దొంగలు ఎత్తుకెళ్లారు.ఈ చోరీ బుధవా రం మధ్యాహ్నం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి సమయంలో ఇంటి చుట్టుపక్కల వారు తాళాలు పగిలి ఉండటాన్ని గమనించి నరేందర్ రెడ్డికి సమాచారం అందిం చారు. దీంతో వెంటనే ఇంటికి చేరుకున్న నరేందర్ రెడ్డి అతని భార్య చోరీ జరిగినట్లు నిర్ధారిం చుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్న ఏసీపీ శ్రీనివాస్, సీఐ విజయ్ బాబు, ఎస్సైలు రమ, చంద్రమోహన్ పరిశీలించారు. ఈ కేసులో వివరాలు సేకరించడానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయం తీసుకున్నారు. కాగా, ఇంట్లో మొత్తం 38.5 తులాల బంగారం ఉన్నప్పటికీ, దొంగలు కేవలం 3.8తులాల బంగారాన్ని మాత్రమే దొంగిలించడం గమనార్హం. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడీ టీచర్లకు పోషన్ బి,పడాయి-బి ట్రైనింగ్ పై శిక్షణ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని లైన్స్ క్లబ్ సమావేశ భవనంలో మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అంగన్వాడీ టీచర్లకి పోషన్ భీ పడాయి- భీ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణలో అంగన్వాడి టీచర్లకు కార్యక్రమం వివరాలను తెలియజేశారు.బాల్య సంరక్షణ,విద్యపై, అంగన్‌వాడీ వ్యవస్థపై శిక్షణ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పోషణ్ మాసం కార్యక్రమాల వీడియోలను టీచర్లకు చూపించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ, అబ్జర్వర్ గోపాలకృష్ణ, కోఆర్డినేటర్ సప్న, ఐసిడిఎస్ సాయిలు పాల్గొన్నారు.



# పడకల్‌లో అభివృద్ధి పనులకు సహకరిస్తా

## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని పడకల్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనుల కోసం సహకరిస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. పడకల్ గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్మశాన వాటికకు వెళ్లే మాలాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి, పడకల్ పెద్ద చెరువు అలుగు నిర్మాణానికి తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ మయి, ఎండిఓ సతీష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, పడకల్ వీడిసి కమిటీ మెంబర్స్, నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, సాయి రెడ్డి, చిన్న సాయి రెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, కొలి ప్యాక్ భాస్కర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్, నట్టా తిరుపతి, లక్ష్మణ్, ఆర్మూర్ గంగారెడ్డి, నాగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# తర్లికొండ విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తొర్లికొండ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు జస్సు వినోద్ క్రీడా దుస్తులను అందజేశారు. ఈ క్రీడా దుస్తుల వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎమ్. శ్రీనివాస్ హాజరై క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్నేహలత తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 20 వరకు అంతర్ పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీలకు క్రీడా దుస్తులు విద్యార్థులకు అందజేయడం అభినందియమన్నారు. క్రీడా దుస్తుల దాత జస్సు వినోద్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారులకు ఈ క్రీడా దుస్తులు అందించానన్నారు. భవిష్యత్తులో మరింత సాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ, సంతోష్, ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్ పాల్గొన్నారు.

# ఘనంగా గంధం రాజుపుట్టినరోజు వేడుకలు..

## శుభాకాంక్షలు తెలిపిన విలేకరులు తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ 4వ ఫేస్ వద్ద ఉన్న పెద్దమ్మ గుడిలో 114 డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ గంధం రాజు పుట్టినరోజు వేడుకలను వారి అభిమానులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, కూకట్ పల్లి ఆంధ్రప్రభ జోన్ ఇంచార్జి దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి, రవీందర్, అనిల్ యాదవ్, భాను, శీను, మనీ, చిన్న, తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించి పూల బొకేటను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..

# డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి

## డిగ్రీ కళాశాలల పిడిఎస్యు అధ్యక్షురాలు వైష్ణవి డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని డిగ్రీ కళాశాలల పిడిఎస్యు అధ్యక్షురాలు వైష్ణవి డిమాండ్ చేశారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత పవనాన్ని నిర్మించాలని కళాశాల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల పి డి ఎస్ యు అధ్యక్షురాలు వైష్ణవి మాట్లాడుతూ.., డిచ్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనేది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం జరుగుతుందనీ తెలిపారు. కనీస వసతులు లేకుండా విద్యార్థులకు, విద్యార్థినీలకు టాయిలెట్ సౌకర్యాలు లేకుండా కొనసాగడం సిగ్గుచేటన్నారు. కోళ్ల ఫారం లాంటి తరగతులల్లో చెట్లు, పురుగులు, పాములు తిరిగే తరగతి గదులు ఉండడం బాధాకరమన్నారు. తుప్పు పట్టిన గోడలు, ఎప్పుడు కూలిపోతుందని భయంతో బిక్కుబిక్కుమంటూ ఉండే పరిస్థితి నెలకొందన్నారు. త్రాగడానికి నీరు లేకుండా, కనీస వసతులు లేకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొనసాగడం దుర్మార్గమన్నారు. వెంటనే రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ డిచ్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కమిటీ నాయకులు దీపిక, సుష్మ, మానస, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లాలలో దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదికారులను అదేషించారు.గురువారం బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించిన కలెక్టర్‌కు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం అందించి, సాంప్రదాయరీతిలో సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పరిసరాలను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. క్యూ లైన్లు, వి ఐ పి క్యూ లైన్స్, అక్షరాభ్యాసం మండపాలు, దర్శనం, లడ్డు కౌంటర్లు, సీసీటీవీ కెమెరాలు, అన్నదానం, తాగునీరు, వసతి వంటి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. లైటింగ్, పార్కింగ్, పూల అలంకరణ, పెయింటింగ్, నిరంతరం సానిటేషన్, మొబైల్ టాయిలెట్, వైద్య శిబిరం, పోలీస్ సెక్యూరిటీ, గోదావరి ఘాట్స్ వద్ద సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారులను తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు, ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పటాక్, ఏ ఎం సి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్, ఆలయ ప్రత్యేక అధికారి సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజని దేవి, డిపి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవనచంద్రతో పోలీస్, ఫైర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా అదానపు ఎస్పీగా ఉట్నూర్ ఎఎస్పి కాజోల్ సింగ్‌కు పదోన్నతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఎఎస్పి గా పనిచేస్తున్న కాజల్ సింగ్ ను ఆదిలాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా పదోన్నతి, కలిపిస్తు గురువారం కేంద్ర హెూం శాఖా ఉత్తరవులు జారి చేసింది. ఉట్నూర్ ఎఎస్పి గ విదులు నిర్వహిస్తున్న 2021 ఐపీఎస్ బాచ్ కు సంబందించినా కాజోల్ సింగ్ కు పదోన్నతి ఇచ్చిన కూడా అమెను ఉట్నూర్ లో యధా స్థానంలో అదనపు ఎస్పీగా విదులు నిర్వహిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జరిచేసింది. రాష్ట్రాంలో అయిదుగురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతి లభించాంగ ఇందులో మహిల ఐపీఎస్ అధికారి హెూదాలో కాజోల్ సింగ్ కు పదోన్నతి విషయంలో ప్రదాన్యత దక్కడం విశేషం.

# మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛభారత్ ప్రధాని మోడీ లక్ష్యం సంకల్పం



## ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది, స్వచ్ఛభారత్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ స్వామి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహాత్మా గాంధీ కలలు కన్న స్వచ్ఛభారత్ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం సంకల్పం అని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది, స్వచ్ఛభారత్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాదాసు స్వామి యాదవ్ అన్నారు. దేశ వ్యాప్తంగా సేవ పక్షంలో భాగంగా ఓబిసి మోర్చా నిజామాబాద్ రూరల్ నియోజవర్గం మోపాల్ మండలంలోని బాడ్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అదికార ప్రతినిది, స్వచ్ఛభారత్ అభియాన్ నిజామాబాదు ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాదాసు స్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం స్వచ్ఛభారత్ గా ఉండాలనే లక్ష్యంతో సంకల్పంగా మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతవని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా 2014 అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది అని స్వామి యాదవ్ అన్నారు. భారతదేశం అంతట మరియు పరిశుద్ధాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ మూల విసర్జన ను నిర్మించడమ మరియు మెరుగుపరచడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం, సంకల్పం, ఆశయమని ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువుగా లక్ష్యంగా సంకల్పం బునిన నరేంద్ర మోడీకి దేశ ప్రజలందరూ కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా బాసటగా ఉండాలని ఓబీసీ మోర్చారాష్ట్ర అధికార ప్రతినిది స్వామి యాదవ్ కోరినారు. ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రూరల్, ఎంపీటీసీ గంగాధర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు సర్పంచ్ శశంక్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సురేష్, కిషన్, మోర్చా మండల అధ్యక్షుడు గంగాధర్, బూత్ అధ్యక్షులు మహేందర్, సతీష్, నర్సయ్య, రాములు, సాయిలు టీచర్లు రాజేందర్ రెడ్డి, విద్యార్థులు పాలుగోన్నారు.

TIMES OF VARTHA (19-09-2025)_times of varha main (13-2).qxd 9/19/2025 10:20 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
19-09-2025


# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగాలి

**విద్యార్థులకు కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధ**

**చింతకుంటలో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రం తనిఖీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధించారు. గురువారం ఆయన మోస్రా మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యారు. వారిని పలు ప్రశ్నలు వేసి, బోధనా సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థుల సందేహాలను కలెక్టర్ ఎంతో ఓపికగా నివృత్తి చేస్తూ, అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా పాలనాధికారిగా తన ప్రస్థానం గురించి తెలియజేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించారు. ఉన్నత స్థానాలకు చేరితే విస్తృత స్థాయిలో ప్రజలకు, సమాజానికి సేవ చేసే అవకాశం, అదృష్టం లభిస్తుందని, తద్వారా వ్యక్తిగతంగా మంచి భవిష్యత్తు, గౌరవం దక్కడంతో పాటు ఎంతగానో సంతృప్తి దక్కుతుందని సూచించారు. చదువులో ఎలా రాణించాలి, పరీక్షల్లో విజయం ఎలా సాధించాలి, లక్ష్యానికి అనుగుణంగా సిలబస్ ను ఏవిధంగా సకాలంలో పూర్తి చేసుకోవాలి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ ప్రణాళికను ఎలా సిద్ధం చేసుకోవాలి తదితర అంశాలను విద్యార్థులకు కలెక్టర్ సవివరంగా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంతో పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఎలాంటి సందేహాలు ఉన్నా నిస్సంకోచంగా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. విద్యార్థి దశలో కష్టపడితే, మిగితా జీవితమంతా తమ కుటుంబంతో కలిసి హాయిగా గడపవచ్చని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయా, ఏకరూప దుస్తులను అందిచారా అని ఆరా తీశారు.

**డైట్ ప్లాన్ తూచా తప్పక పాటించాలి**



అంతకుముందు కలెక్టర్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించి, విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. డైట్ ప్లాన్ ను తూచ తప్పకుండా పాటించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ను ఆదేశించారు. పాఠశాల నిర్వహణను చక్కదిద్దాలని, ఉత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాగా, ప్రైమరీ పాఠశాలలో బాలుర కోసం వెంటనే టాయిలెట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన 12వ ఎన్సిసి తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. కె. రసూల్ బి, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపరిడెంట్ కే. జనార్దన్ రెడ్డి, ఎన్ వై కే కోఆర్డినేటర్ బి. శైలీ, ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగా రత్నం, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగపతి రమేష్ గౌడ్, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ, ఏపీఏ రషీద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎం.పి గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన శుభసందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ డివిజన్ తరఫునుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళతో కలిసి తరలివెళ్లి రంజిత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళ, తదితరులు పాల్గొన్నారు..
మీ రాసిన వార్తను పత్రికా శైలిలో కొంచెం మెరుగుపరచి ఇస్తున్నాను:

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి వార్షిక కార్యక్రమం

**నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి నలమాధ పురుషోత్తమ రెడ్డి వార్షిక కార్యక్రమం శనివారం జేఆర్సి గ్రాండ్ బ్యాంకెట్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై పురుషోత్తమ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నేతలు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు దండగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ప్రధాని మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని సేవాపక్షంలో భాగంగా, కూకట్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద భారతీయ యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని రక్తదానం చేసిన దాతలను అభినందించారు. జిల్లా ఇంచార్జి మల్లారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. సేవ హీ - సంఘటన్ అనే ఆలోచనతో మోదీ దేశ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా మేము సమాజానికి మేలు చేసే అవకాశాన్ని పొందుతున్నాం. కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్‌రావు, హర్షణపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, వంశీ రెడ్డి, యువమోర్చా నాయకులు హరి ప్రసాద్, ఈ. సాయి ప్రసాద్, తిరుపతిరెడ్డి, క్రాంతి కుమార్, దారా సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

**అత్యాధునిక వైద్య విధానంతో నయం చేయవచ్చు**

**హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రక్త క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని, అత్యాధునిక వైద్య విధానం ద్వారా నయం చేయవచ్చని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసం రక్త క్యాన్సర్ దినోత్సవంగా జరుపబడుతుందని, రక్త క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని, ఈ వ్యాధిని అత్యాధునిక చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. క్యాన్సర్ అత్యంత ఖరీదైన, అభివృద్ధి చెందిన దేశాలలో 10 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, ఇక్కడ మాత్రం 20 లక్షలలో వైద్యం పూర్తవుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతాప్ అనే బాలుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిని సంప్రదించగా 2014 నుంచి 2017 వరకు చికిత్స అందజేయడంతో బాలుడు అత్యంత మెరుగుగా క్రీడలలో, చదువులో రాణిస్తున్నాడని, 13 సంవత్సరాల సోమేశ్వర్ ఇదే వ్యాధితో బాధపడుతుంటే అతనికి కూడా చికిత్స అందజేయడం జరిగిందని తెలిపారు. దీంతో బాలుడు చలాకీగా ఉన్నాడని, వర్ని మండలానికి చెందిన రామారావు 8 సంవత్సరాల నుంచి రక్త క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకొని సమాజంలో చలాకీగా పని చేసుకుంటున్నారని వివరించారు. రక్త క్యాన్సర్లు ఒకప్పుడు భయం అనిశ్చితిని కలిగించాయని, కానీ 2025లో ఖచ్చితమైన వైద్యం రోగనిరోధక చికిత్సలు లక్ష్యంగా చేసుకున్న మందులు అధునాత ఎముక మధ్య బోన్ మారో మార్పిడి కారణంగా అనేక రకాల రక్త క్యాన్సర్లు రక్త రుగ్మతలలో 90% మించిపోయాయని, నేడు రోగులు బతికేవారు కాదని, వారు పూర్తిగా సాధారణ ఆరోగ్యకరమైన జీవితాలను ఈ చికిత్స ద్వారా గడుపుతున్నారని అన్నారు. భారతదేశంలో ప్రతి 20 సెకన్ లకు ఎవరైనా ఒకరు రక్త క్యాన్సర్ కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని, అయినప్పటికీ మన దేశంలో అందుబాటులో ఉన్న ఆధునిక సంరక్షణతో నేడు చాలామంది రోగులలో రక్త క్యాన్సర్ నయమవుతుందని అన్నారు. ఆరోగ్యం డబ్బు లాంటిదని, మనం దానిని కోల్పోయే వరకు దాని విలువ గురించి మనకు నిజమైన ఆలోచన ఉండదని ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. క్యాన్సర్ అంటేనే భయపడే రోజులు పోయాయని, ప్రతి క్యాన్సర్ కి చికిత్సలు తప్పకుండా చేయబడతాయని చికిత్సలతో నయమవుతాయని వివరించారు.

# భారీ వర్షాల కు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 1 కాలనీ లో బావి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూలడం జరిగింది. జరిగిన విషయం తెలుసుకొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పర్యటించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సహాయక చర్యల్లో పాల్గొన్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలు అందరూ వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండాలని, అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని,ప్రతి ఒక్కరూ కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని, పిలుపునిచ్చిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం వలన జనప్రియ నగర్ ఫేస్ 1 లో చుట్టు పక్కల ప్రజలకు, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని , అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎం సి అధికారులు డిఈ శ్రీదేవి, ఏఈ ప్రతాప్ నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, సాదిక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# హిమాయత్ నగర్ టీటీడీ టెంపుల్ చైర్మన్‌గా నేమూరి శంకర్ గౌడ్ నియామకం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రంలోని వివిధ దేవాలయాల బోర్డులకు ఛైర్మన్లను నియమించిన కూటమి ప్రభుత్వం టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీలకు దేవాలయాల బోర్డులకు ఛైర్మన్ల నియామకం.టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా, హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ టెంపుల్ చైర్మన్ గా, జనసేన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నాయకులు నేమూరి శంకర్ గౌడ్ నియామకం..

# కల్చరల్ డైరెక్టర్‌ను కలిసిన ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



తెలంగాణరాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా నూతనంగా నియమితులైన ప్రముఖ కవి విమర్శకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డిని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ హైదరాబాద్ రవీంద్ర భారతి లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా విశిష్ట సేవలందించిన ఘనత నరసింహారెడ్డి సొంతమని, ఆయన హయాంలో సాహిత్య వెలుగులు విరజిమ్మాయని ఆయన అన్నారు. భాష సాంస్కృతిక శాఖ సంచాలకునిగా తెలంగాణ భాషకు, తెలంగాణ ప్రజా కళలకు, సాహిత్యానికి, సాంస్కృతిక వికాసానికి హైదరాబాద్ కేంద్రం గానే కాక తెలంగాణ నలుమూలలా పట్టాభిషేకం జరుగుతుందన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యావత్ ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ప్రధానమంత్రి మోదీ పుట్టినరోజు సందర్బంగా సేవా పక్షంలో భాగంగా బిజెపి శ్రేణులు నిర్వహించిన స్వచ్ భారత్ కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా దేవి రోడ్ చౌరస్తా నుండి పాత గంజ్ కమాన్ వరకు ఎమ్మెల్యే స్వయంగా రోడ్లను శుభ్రం చేసి చెత్తను ట్రాక్టర్ లోకి ఎత్తారు. అనంతరం మహిళ మోర్చ ఆధ్వర్యంలో అక్షరధామ్ పాఠశాలలో నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచన పోటిల్లో పాల్గొన్ని ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు ముఖ్యంగా ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. మోదీ పుట్టినరోజు సందర్బంగా దేశవ్యాప్తంగా అనేక సేవకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందూర్ జిల్లా వ్యాప్తంగా కూడా అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి మోదీకి బహుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. గత కొద్దీ రోజుల నుంచి చెత్త నిల్వ ఉండటం పై మున్సిపల్ సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. రోజు చెత్తసేకరణ జరగాలని, చెత్త నిల్వలు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-09-2025


# నల్లవెల్లి, కొత్తపల్లిలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు




టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి

యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, నల్లవెల్లి గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీపీఎం మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ 'భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ వక్రీకరించడం సరికాదు. ఈ పోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 3 వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను నిర్మించింది. పది లక్షల ఎకరాల భూములను పంచింది. కూలి పెంపు, వెట్టి చాకిరి నిర్మూలన, వడ్డీ అప్పుల రద్దు వంటి ఎన్నో విజయాలను సాధించింది" అని గుర్తుచేశారు. అలాగే నిజాం, దేశ్ముఖులు, పటేలు, పట్వారీల దౌర్జన్యాలు పరాకాష్టకు చేరడంతోనే ఈ పోరాటం ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నిజాం విధానాల్లాగే నేటి ఆర్ఎస్ఎస్-బిజెపి ఫాసిస్టు విధానాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. సాయుధ పోరాట చరిత్రను హిందూ-ముస్లిం కోణంలో వక్రీకరించే ప్రయత్నాలు చేస్తే ప్రజలు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు చందు నాయక్, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, అర్చన, పద్మ, ఉడుతల జంగయ్య, శాఖ కార్యదర్శి సిహెచ్. సత్యం, నాయకులు గిరికాంత్, ఐలయ్య, రమేష్, గణేష్, యాదగిరి, సత్తయ్య, శ్రీశైలం, చంద్రయ్య, వెంకటేష్, అబ్బాస్, మహేష్, కిరణ్, నరసింహ, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ 86వ పాలకవర్గ సమావేశం..




టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు జరిగిన 86వ పాలకవర్గ సమావేశంలో టీజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక లావాదేవీలు, టర్నోవర్స్, జిల్లాల వారీగా డీసీసీబీ బ్యాంకుల పనితీరు మరియు పురోగతి, ఐటీ రంగం, నెట్వర్క్ అభివృద్ధి, డిపాజిట్స్ పై అవగాహన, ఆర్బీఐ, నాబార్డ్ సర్కులర్ల అమలు, వ్యవసాయ రుణాలు, రైతు రుణమాఫీ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం సిమ్లాలో జరిగిన జాతీయ సహకార సదస్సులో టీజీ క్యాబ్ కు అవార్డు లభించిన సందర్భంగా, బ్యాంకు సిబ్బంది చైర్మన్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ ఉత్తమ ప్రతిభకు గాను ఎండీ, సీజీఎం, ఉద్యోగులను పాలకవర్గం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మన్ మామిల్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఖమ్మం డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజా రెడ్డి, అదనపు రిజిస్ట్రార్ నంద కిషోర్, టీఎస్కాబ్ ఎండీ వై. కృష్ణా రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం...

### 36 నెలలుగా అద్దె బకాయిలు...





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అద్దె బకాయిలు 36 నెలలుగా చెల్లించకపోవడంతో యజమానులు బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గురువారం తాళం వేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రైవేటు భవనంలో పనులు నిర్వహి స్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న అర్జీదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి తాళం వేయడంతో చేసేదేమి లేక సబ్ రిజిస్ట్రార్తో పాటు కార్యాలయ సిబ్బంది బయట నిలబడాల్సిన పరిస్థితి నెకొంది. దింతో రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయం అద్దె నెలకు రూ. 74 వేలు గడిచిన 36 నెలలుగా అద్దె చెల్లించక పోవడంతో అద్దె రూ. 26,64000 లక్షల అద్దె బకాయి చెల్లించాలని సదరు భవనం యజమానులు ఈ నెల 8 వ తేదీన నోటీసును కార్యాలయానికి వచ్చి సబ్ రిజిస్ట్రార్కు అందించి, పలు మార్లు అద్దె చెల్లించాలని అడిగినా స్పందించక పోవడంతో సదరు భవనం యజమానులు కార్యాలయానికి తాళం వేశారు. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్ అధికారి సాయిబాబాను వివరణ కోరగా అద్దె చెల్లించాల్సిన విషయం వాస్తవమేనని, ఉన్నత అధికారులకు సమాచారం చేరవేశామని తెలిపారు. జిల్లా ఉన్నత అధికారులు భవనం యజమానులతో మాట్లాడి బాకాయి పడ్డ అద్దె చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో తాళం తీసి యధావిధిగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగించారు.

# పెండింగ్ మెడికల్ బిల్లులను పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పెన్షనర్ల, ఉద్యోగుల, ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిడెంట్ ఆధ్వర్యంలోని జిల్లా మెడికల్ బోర్డు వద్ద అనేకం పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మెడికల్ బోర్డు సమావేశాలు సక్రంగా జరగటం లేదని, దీని మూలంగా పెన్షనర్లు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా నాయకులు ఈవిఎల్ నారాయణ, శిర్ప హనుమాన్లు, పురుషోత్తం, సత్యనారాయణ, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# "చదువుతోపాటు క్రీడల్లో ప్రాతినిధ్యం వహించాలి"

### నూతన పాఠశాల భవన నిర్మాణానికి సహకరిస్తా

### మండల స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

పాఠశాల స్థాయిలో ఉన్న విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ ప్రాతినిధ్యం వహించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సూచించారు. జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంతర పాఠశాల క్రీడలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ప్రారంభించారు. మొదట వివిధ గ్రామాల్లోని క్రీడా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడ జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రాతినిధ్య ఊహించాలని సూచించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, రెండిటిని సరి సమానంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్, డీఈవో అశోక్, ఎమ్మార్వో కిరణ్ మయి, ఎండిఓ సతీష్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా క్రీడల నిర్వహణ కార్యదర్శి నాగమణి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, పడకల్ వీడిసి కమిటీ మెంబర్స్, నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, సాయి రెడ్డి, చిన్న సాయి రెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, కొలి ప్యాక్ భాస్కర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి వినోద్, నట్టా తిరుపతి, లక్ష్మణ్, ఆర్మూర్ గంగారెడ్డి, నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కాలేజ్ లెక్చరర్ నాగజ్యోతికి డాక్టరేట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆంగ్ల విభాగం అధ్యాపకురాలు నాగజ్యోతి తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి "మంజు కపూర్ రచించిన నవలలలో కుటుంబం, వివాహం, సమాజం" అనే అంశంపై డాక్టర్ కె. వి. రమణాచారి పర్యవేక్షణలో పరిశోధన చేసి పి. హెచ్.డి. పట్టా అందుకున్నారు. కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ నాగజ్యోతిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకురాలు నాగజ్యోతి బోధన లోనూ, కళాశాల కార్యక్రమాలన్నింటిలో చురుకుగా సేవలు అందిస్తుందని, ఎన్నో బాధ్యతల మధ్య డాక్టరేట్ పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్, పీఆర్.ఓ, ఆంగ్లవిభాగం అధిపతి డాక్టర్ దండుస్వామి, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, వివిధ విభాగం అధిపతులు, డాక్టర్ రంజిత, వినయ కుమార్, డాక్టర్ జయప్రసాద్, రాహుల్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, అధ్యాపకులు వివేకానంద్, భోజదాస్, గంగాధర్, ప్రతిభ, వెంకటరమణ, ఏ.ఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయ భాస్కర్, కార్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్లాస్టిక్ వొద్దురా.. వెదురే ముద్దురా.. ప్లాస్టిక్ భూతన్ని తరిమికొడదాం

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహీంద్రా మేదరి ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ లేని రోజుల్లో వెదురుతో ఎన్నో రకలైన ప్యాను, ఉట్టి, కూరగాయల స్టాండ్, పల్లకీలు, ఇండ్లు, కుర్చీలు, మంచాలు, ఎడ్లబండ్లు, బుట్టిలు, చాటలు, జల్లడలు, సోపాలు మరెన్నో మేదర కులస్థులు తయారు చేస్తే కొనుగోలు చేసేవారు. ప్లాస్టిక్ వచ్చిన తరువాత మా పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మేదరి కులాలను పట్టించుకుని వెదురును ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని అన్నారు. మేదరి కుల భవనం కట్టించాలని, రాష్టంలో నామినేట్ పదవులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసహకార సంఘం బ్యాంక్ చైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ జిల్లా ఫ్లోర్ లీడర్ భూపతి గళ్ళ మహిపాల్, ఓబీసీ చైర్మన్ సుబ్బురు మల్లిక పాండు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమాకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి చంద్రయ్య, జిల్లా కోశాధికారి ఎలమల యాదగిరి, ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి మదిరె నాగరాజు రాష్ట్ర, జిల్లా, మండలాల మేదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సేవ పక్వాడ్లో భాగం కావాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న లిసేవ పక్వాడ్లి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని బీజేపీ బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ పిలుపునిచ్చారు. గురువారం ఏరాజ్పల్లి గ్రామంలోని వాటర్ ప్లాంట్ దగ్గర చెట్ల పొదలను శుభ్రం చేసి చెత్తను తొలగించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశాన్ని విశ్వగురువుగా పరిచయం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సేవ పక్వాడ్ మండల కన్వీనర్ జిలకర ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, శక్తికేంద్ర ఇంచార్జి నర్సారెడ్డి, బూత్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఆచుత్ రెడ్డి, బంతి లాల్, సీనియర్ నాయకులు సాయిరెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి పవన్, నాయకులు విష్ణు, నవీన్తో కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మా జ్యోతి బాపూలే విద్యార్ధి సిద్దు ఎంపిక

ఐనవోలు, సెప్టెంబర్18, టైమ్స్ఆఫ్ వార్త:



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మ జ్యోతి బాపూలె ఐనవోలు (బాలుర) పాఠశాల క్రీడాకా రుడు సిద్దు ఎంపికయ్యారు. గత నెల 20 వ తేదీన హన్మకొండ జవహరలాల్ నెహ్రు స్టేడియం లో జరిగిన జోనల్ స్థాయి సెలక్షన్ లలో పాల్గొని, హన్మకొండ జోన్ కి ఎంపిక అయ్యాడు. 21వ తేదీన భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ (మాణిక్యపూర్) గ్రామపంచాయతీ గ్రౌండ్ లో హన్మకొండ జిల్లా స్థాయి టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్ లో హన్మకొండ జిల్లా లోని 5జోన్ ల క్రీడాకారులు పాల్గొన్నారు. హన్మకొండ జోన్ టీం వచ్చిన ప్రతి టీం పైన విజయం సాధించి ప్రథమస్థానం దక్కించుకుంది. ఈ క్రీడలలో హన్మకొండ జోన్ తరుపున ఆడిన మహాత్మ జ్యోతి బాపూలె క్రీడాకారుడు పి.సిద్దు ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత తెలిపారు. హన్మకొండ జిల్లా టీం కి ఎంపిక అయినా క్రీడాకారులు అందరూ సెప్టెంబర్ 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే క్యాంపు లో పాల్గొని, ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. గురువారం ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత, ఉపాధ్యాయ బృందం కలిసి వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్, ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థి సిద్దు ను అభినందించారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తోంది : దండి వెంకట్




టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ సిటీ

తెలంగాణ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి దాన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. 4 వేల మంది బహుజన శ్రామిక కమ్యూనిస్టు గెరిల్లా యోధుల బలిదానాలతో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ త్యాగాల వారసత్వమని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను లిబహుజన శ్రామిక ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ రాజ్యాధికార దినోత్సవంలిగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోరాట చరిత్రను హిందూ-ముస్లిం కోణంలో చూపిస్తూ అధికారం సాధించాలనే బిజెపి ప్రయత్నాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రకుల పేదలు ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. "1946 జూలై 4న 19 ఏళ్ల దొడ్డి కొమురయ్య యాదవ్ రక్తబిందువుతో మొలకెత్తిన ఈ పోరాటం బహుజన స్వయం గౌరవ సాయుధ ప్రతిఘటనకు నాంది పలికింది" అని గుర్తుచేశారు. నిజాం, అతని తొత్తులు, దోపిడి కులాధిపత్యానికి వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటం ప్రపంచ విప్లవాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. ఈ సమావేశానికి బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత అధ్యక్షత వహించగా, నిర్మల్ జిల్లా నాయకులు బి. అరుణ, మంచిర్యాల కన్వీనర్ కె. సమ్మయ్య, కొమరం భీమ్ జిల్లా కన్వీనర్ చెతన్ కుమార్, కామారెడ్డి నాయకులు వడ్ల సాయి కృష్ణ, గంగామణి, ప్రసాద్, రాజశేఖర్, నిజామాబాద్ నాయకులు రాధా, శ్రీనివాస్తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999